**ట్రెండింగ్‌లో శ్రీలీల 'పుష్ప-2' పాట**

శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా నటించిన తొలిచిత్రం 'పెండ్లి సందడి'తో హీరోయిన్ పరిచయమైంది కథానాయిక శ్రీలీల. ఆ చిత్రంలో ఆమె ఎనర్జీ, డ్యాన్సింగ్ టాలెంట్ చూసి హీరోయిన్‌గా వరుస అవకాశాలు వచ్చాయి. అనతి కాలంలోనే క్రేజీ హీరోలందరితో కలిసి నటించే అవకాశం తనను వరించాయి. డ్యాన్సులతోనే సినిమా గట్టెక్కిందనే ప్రచారం కూడా అప్పట్లో జరిగింది.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్...**

తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. విభజన హామీలలో ఇది కూడా ఉంది. ప్రస్తుతం కాజీపేటలో ఉన్న ఓవర్ హాలింగ్ వర్క్ షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏడాది జులై 5న దక్షిణ మధ్య రైల్వే జీఎంకి రైల్వే బోర్డు లేఖ రాసింది.


సూర్యాపేట | శుక్రవారం | 29-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 296 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## నేడు ఢిల్లీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం
- పాల్గొననున్న పార్టీ ముఖ్య నేతలు, కాంగ్రెస్ పాలిత సీఎంలు
- రేవంత్ రెడ్డి వెంట వెళ్లనున్న మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్‌బీనవంబర్28(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ...
# ఉద్యోగాల నుంచి తొలగిస్తాం

## గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై రేవంత్ ఆగ్రహం

**పాఠశాలలు, గురుకులాల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం**

**పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న రేవంత్**

హైదరాబాద్,నవంబర్28,(నిజం చెపుతాం) గురుకుల పాఠశాలల వసతి గృహాల్లో తరచుగా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటుచేసుకుంటుండటంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, గురుకులాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని అన్నారు.విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం చెప్పారు. పౌష్టికాహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను కూడా పెంచామని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని హెచ్చరించారు. పదేపదే హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రావడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ అన్నారు. బాధ్యులపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలని ఆదేశించారు.





## తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో కీలక మార్పులు

- ఇంటర్నల్ మార్కుల విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం
- ప్రస్తుతం ఇంటర్నల్‌కు 20 మార్కులు
- ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని నిర్ణయం

హైదరాబాద్,నవంబర్28,(నిజం చెపుతాం) పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతికి 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది.ఇక నుంచి 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్స్ ఇవ్వాలని నిర్ణయించింది.

# పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి....
# భోజనం చేసిన కేటీఆర్, హరీశ్ రావు

- ఎదురెదురుగా కూర్చొని భోజనం చేసిన కేటీఆర్, హరీశ్ రావు
- తమకు ఏం కావాలో సర్వర్లను అడిగి తెప్పించుకున్న నేతలు
- సరదాగా మాట్లాడుకుంటూ భోజనం చేసిన నేతలు
- మూసీ ప్రాజెక్టుపై వాస్తవాలను దాచి పెడుతోంది: హరీశ్ రావు



హైదరాబాద్,నవంబర్28,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హైదరాబాద్ బీఆర్ఎస్ భవన్‌లో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ ఇద్దరు నేతలు టేబుల్‌పై ఎదురెదురుగా కూర్చొని భోజనం చేశారు. తమకు ఏం కావాలో సర్వర్లను అడిగి మరీ తెప్పించుకున్నారు. సరదాగా మాట్లాడుకుంటూ వారు భోజనం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

**మూసీ ప్రాజెక్టుపై వాస్తవాలను దాచి పెడుతోంది: హరీశ్ రావు**

**మూసీ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని హరీశ్ రావు విమర్శించారు. అంతకుముందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పార్లమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని, ఇది సిగ్గుచేటు విషయమన్నారు. మూసీ ప్రాజెక్టుపై కేంద్రానికి, పార్లమెంట్‌కు ఒకటి చెప్పి... మరొకటి అమలు చేస్తున్నారని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు పార్లమెంటుకు చెప్పారని, ఇది అవాస్తవమన్నారు.**



## జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

**14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్**

~~జార్ఖండ్,నవంబర్28,(నిజం చెపుతాం) ఝూర?ండ్ ముఖ్యమంత్రిగా~~ జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఝూర?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝూర?ండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# గురుకులాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు టాస్క్‌ఫోర్స్

**ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలనూ తేల్చనున్న టాస్క్‌ఫోర్స్**


**పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశాలు**

**ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని స్పష్టీకరణ**

హైదరాబాద్,నవంబర్28,(నిజం చెపుతాం) గురుకులాలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు తెలంగాణ ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవల గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూశాయి. ఈ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను టాస్క్‌ఫోర్స్ తేల్చనుంది.ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను తేల్చి, బాధ్యులను గుర్తించనుంది.పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీలో సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని తెలంగాణ సీఎస్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట చేసే ముందు కిచెన్‌ను



పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు ఆహారం వడ్డించాలి. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.



## ప్రధాని మోదీని చంపేస్తామంటూ ముంబై పోలీసులకు ఫోన్ కాల్

ముంబై,నవంబర్28,(నిజం చెపుతాం) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ముంబై పోలీసులకు ఫోన్ చేసి హెచ్చరించారు. దీంతో అలర్టయిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఓ మహిళ (34) ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ముంబై పోలీస్ కంట్రోల్ రూంకు ఓ మహిళ ఫోన్ చేసి ప్రధాని మోదీని చంపేందుకు ప్లాన్ సిద్ధం చేశామని తెలిపింది. ఇప్పటికే ఆయుధం కూడా రెడీ చేశామని చెప్పింది. ఈ ఫోన్ కాల్ ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సదరు మహిళను పట్టుకున్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



వలిగొండ నవంబర్ 28 (నిజం చెప్తుతాం)

మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో గురువారం శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేని ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ మెంబర్లు సాదరంగా ఆహ్వానించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన అనంతరం మండల పరిధిలోని వివిధ కార్యక్రమాలకు హాజరై వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల భీమ లింగేశ్వర స్వామి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెడ్లరేపాక గ్రామపంచాయతీ శివారులో గల మనిగండ్ల గుట్ట ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గురుకుల విద్యాలయాలకు ఒకే చోట చేర్చే విధంగా నిర్మించ తలపెట్టే ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనాలు నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. అనంతరం వలిగొండ పట్టణ కేంద్రంలోని తొర్రూర్ క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా స్థాపించిన మత్స్యాద్రి వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ పసల సుధాకర్, డాక్టర్లు నెలకొల్పిన వైద్యశాలను ప్రారంభించారు. వలిగొండ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నరేందర్ కి ఆర్థిక సహాయం అందజేత



-టి జే యు జిల్లా అధ్యక్షులు : మహమ్మద్ షానూర్

వలిగొండ నవంబర్ 28 (నిజం చెప్తుతాం)

మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. విషయం తెలుసుకొని గురువారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి ఆయన ఇంటికెళ్లి పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన టి జె యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ హైస్కూల్లో మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి ఘన నివాళులు



మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో గురువారం మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి కార్యక్రమం నేతాజీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. బడుగు వర్గాల పితామహుడు, మహోన్నత సామాజిక సంస్కర్త పూలే సేవలను గుర్తు చేస్తూ, స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మ పూలే సేవలు ప్రతిసారి స్ఫూర్తి కాగా, ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ హాజరై, మహాత్మ పూలే ఆశయాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల జీవితాలను మెరుగుపరిచేందుకు పూలే చేసిన కృషి, సమాజానికి చీకటి నుండి వెలుగును అందించిన ఆశాజ్యోతి అని వారు అన్నారు.ఈ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, హరి, నూరి, అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, వసంత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని మహాత్మ పూలే జీవిత గాథలపై చర్చలు, ఉపన్యాసాలు వినిపించారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా, మహాత్మ పూలే సేవలను స్మరించుకుంటూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పూలమాలలతో నివాళులర్పించారు. సమాజ సేవలో పూలే ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే నిజమైన నివాళి అని ప్రతి ఒక్కరు ఆకాంక్షించారు.

## దామరచర్ల గురుకులం ఆకస్మిక తనిఖీ - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం



మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

దామరచర్లలోని గురుకుల పాఠశాలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో కిచెన్ నిర్వహణలో లోపాలు కనిపించడంతో ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్, కిచెన్ పరిసరాలను ప్రతిరోజు పరిశీలించి ఫోటోలు తీసి నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు:

వంట ప్రారంభించే ముందు కమిటీ సభ్యులు తినిపించి, ఆహార నాణ్యతను తనిఖీ చేయాలి.విద్యార్థులతో మాట్లాడి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం మీద దృష్టి పెట్టాలి.పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడం తప్పనిసరి.విద్యార్థులకు మంచి భోజనంతో పాటు విద్యాబోధనలోనూ మెరుగులు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమగ్రమైన చర్యలతో విద్యార్థుల ఆహారం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మునుగోడులో మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు



మునుగోడు నవంబర్ 28 (నిజం న్యూస్): డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాద్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు నాయకులు ఆవిష్కరించడం జరిగినది.ఒకటవ తారీఖున జరిగే సింహగర్జనకు ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్కరు చొప్పున వచ్చి సభను విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపించాలని, మన పిల్లల భవిష్యత్తు కోసం భావితరాల కోసం జరుగుతున్న ఈ సంగ్రామంలో అంబేద్కర్ వారసులు, మేధావులు యువత,రాజకీయ పార్టీలకు అతీతంగా,వివిధ సంఘాల నేతలు, అంబేద్కర్ యువజన సంఘాలు,పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..జిల్లా ,మండల,నాయకులు పాల్గొన్నారు...

## ఘనంగా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి .



తిరుమలగిరి ( సాగర్) నవంబర్ 28 (నిజం న్యూస్)

సేవా తత్పరుడు పగడాల సైదులు ఆధ్వర్యంలో ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి పాత్రికేయుల మరియు అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో ఎంపీడీవో ఎంపీవో ఎస్సై వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.మహాత్మ జ్యోతి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే కుల వివక్ష, అంటరానితనం పై పోరాడి బడుగు బలహీన వర్గాలకు హక్కులు సాధించి, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారని ప్రశంసించారు.జ్యోతిరావు పూలే కలలు కన్న సమాజాన్ని నిర్మించేందుకు. అలాగే మహిళల విద్య, అభివృద్ధికి పూలే దంపతులు చేసిన కృషిని కొనియాడారు.జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల పాత్రికేయ మిత్రులు ఎంపీడీవో డిప్యూటీ ఎమ్మార్వో ఎంపీవో ఎస్ ఐ తదితరులు పాల్గొని సామాజిక సేవా కార్యకర్త పగడాల సైదులు ఆధ్వర్యంలో మహాత్ముడి సేవలకు నివాళులు అర్పించారు.

## మిర్యాలగూడ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ఘన నివాళులు



మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నల్లమోతు భాస్కర్ రావు, మహాత్మ జ్యోతిరావు పూలే గురించి వివరించగా, పూలే 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించారు. స్త్రీల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి, తన భార్య సావిత్రి బాయిని అహ్మదాబాద్‌లోని టీచర్ ట్రైనింగ్‌కు పంపించి, దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సామాజిక సమానత్వం, శూద్రుల కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది అని ఆయన చెప్పారు.కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ధనావత్ వీర నాయక్, ధనావత్ ప్రకాష్ నాయక్, నాయకులు సైదా నాయక్, వినోద్ నాయక్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మహాత్మ జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి



– బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 28(నిజం చెప్తుతాం)

మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేపూర్ చౌరస్తా వద్ద జ్యోతి రావు పూలే విగ్రహానికి బుధవారం రోజు బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్,పిసిసి మాజీ సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ కౌన్సిలర్ కుక్కదుగు సోమయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అవేజ్ చిస్తి,బీసీ సంఘం నాయకులు వెంకటేష్,గాజుల క్రాంతి కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బట్టు రామ చంద్రయ్య, నరాల జంగయ్య,పెంట ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ముదిరాజ్, గాజుల క్రాంతి కుమార్, వడిచర్ల కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ,కూర శివకుమార్ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై జ్యోతి రావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## పగడాల సైదులు ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రులకు ఘన సన్మానం..



సమాజ శ్రేయస్సు ...మనందరి బాధ్యత

తిరుమలగిరి (సాగర్) నవంబర్ 28 (నిజం న్యూస్)

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేని లేడు మానవత్వం ఉన్నవాడు నోటికో కోటికో ఒక్కడే ఒక్కడు అంటూ తిరుమలగిరి మండల ప్రజలను ఆపదలో అన్నా అంటే నేను ఉన్న అంటూ సామాజిక సేవకుడిగా తన వంతు సహాయంగా సమాజ సేవ చేసుకుంటూ మండల వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూ సమాజ సేవ చేస్తున్నాడు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను గమనించి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న విలేకరులను గమనించి మండల వ్యాప్తంగా ఉన్న పాత్రికేయ మిత్రులందరికీ ఘన సన్మానం చేయడం జరిగినది. పంట పొలాలు ఏపుగా పెరగాలంటే కలుపు మొక్కలను పీకి పారేయాలి అన్నారు అదేవిధంగా పల్లెలు బాగుంటేనే దేశం బాగుపడుతుంది భిన్నత్వంలో ఏకత్వం అంటూ అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు సాగితే మన మండలం మన రాష్ట్రం మన దేశం ఎంతో ముందుకి వెళుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు ఎంపీడీవో ఎంఈఓ ఎంపిఓ ఎస్ఐ సామాజ సేవకుడు పగడాల సైదులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ నరేందర్ కి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 28(నిజం చెప్తుతాం)

వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి నీలం నరేందర్ తల్లి గారు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి అన్న నేను ఉన్నాను అని మనోధైర్యాన్ని కల్పిస్తూ...5000/- రూపాయాలు ఆర్థిక సహాయం టీజేయు జిల్లా కమిటీ సభ్యుల చేతుల మీదుగా వారికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన టి.జె.యు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కంది చంద్ర కళ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, రవ్వ శివ,జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అజీజ్,విజయ్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సన్మానించిన బూడిద జానీ



యాదగిరిగుట్ట,నవంబర్28 (నిజంచెప్తుతాం)

యాదగిరిగుట్ట మండల ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీనిగురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగాఆకారపు లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధిగా వద్దిగళ్ళ రాజు, ఉపాధ్యక్షుడిగా గోపి నాగరాజును ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన కమిటీని నియోజకవర్గ సీనియర్ నాయకులు బూడిద జానీ మాదిగ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతోనే సుప్రీం కోర్ట్ ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బూడిద సురేందర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు తరలి వెళ్తున్న కార్యకర్తలకు ఆహారం, వాటర్ బాటిల్స్ అందచేస్తాం"



"మాల మహానాడు రాష్ట్ర నాయకులు బీచేపూరి నరసింహ"

చౌటుప్పల్ నవంబరు 28(నిజం చెప్తుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని జరిగిన మీడియా సమావేశంలో నరసింహ మాట్లాడుతూ.. .తన వంతు జాతికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి నల్లగొండ మాల మహానాడు కార్యకర్తలకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జాతీయ రహదారి పక్కన విలేజ్ ఆహారం ఎదురుగా మైదాన ప్రాంతంలో ఆహారపు పొట్లాలు వాటర్ బాటిల్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని తెలిపారు. 341 ఆర్టికల్ రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టు లేదని పార్లమెంటు ఉభయ సభలో చట్టం చేసిన తర్వాత జనాభా ప్రాతిపదికన,జనగణన చేసిన తర్వాతనే వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాలలపై జరుగుతున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు లక్షలాదిగా తరలి వచ్చి మాలల సింహ గర్జనను విజయవంతం చేసి రాజకీయ పార్టీలకు కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాలలు ఏకతాటిపై వచ్చారని తెలిపారు. సింహ గర్జన తో హైదరాబాద్ నీలిమయం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎడ్ల లింగస్వామి,యనమల్ల నాగరాజు,ఆవుల గణేష్, కట్టా శంకర్,సరిపెల్లి యాదయ్య,సాతిరి రమేష్,వల్లబోతు భాస్కర్,సాతిరి సత్యం, సుంకరి హరినాథ్ తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి-ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బిఎల్ఆర్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే గారు కుల వివక్ష, అంటరానితనం పై పోరాడి బడుగు బలహీన వర్గాలకు హక్కులు సాధించి, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారని ప్రశంసించారు.జ్యోతిరావు పూలే గారు కలలు కన్న సమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీతోపాటు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేపడుతూ బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే మహిళల విద్య, అభివృద్ధికి పూలే దంపతులు చేసిన కృషిని కొనియాడారు.జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొని మహాత్ముడి సేవలకు నివాళులు అర్పించారు.

## వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఎన్నిక



అధ్యక్షులుగా బాలగోని హనుమంతు గౌడ్

వలిగొండ నవంబర్ 28 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ (తెలుగు ప్రభ), అధ్యక్షులుగా బాలగోని హనుమంత్ (కిరణాలు), ఉపాధ్యక్షులుగా రెబ్బ కుమార్ స్వామి (కే టివి), ప్రధాన కార్యదర్శిగా బల్గూరి వెంకటరెడ్డి(తరంగాలు), కార్యదర్శిగా దేశపాక కృష్ణ స్వామి(ప్రజా గళం), కోశాధికారిగా మార్క భగవంత (ఆదాబ్ హైదరాబాద్), మీడియా ప్రతినిధిగా సంగిశెట్టి క్రిస్టోఫర్ (ప్రజా గొంతుక), సభ్యులుగా బొడిగే సుదర్శన్, సౌట వెంకటేశం (తెలంగాణ ధూంధాం), దంతూరి లక్ష్మయ్య (తెలంగాణ గళం), నీలం నరేందర్ (నిఘా), కూచిమల్ల నాగేష్ (నిజం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని, తన మన బేధం లేకుండా న్యాయం కోసం ధర్మం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికైన సభ్యులందరికీ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు స్థల పరిశీలన



వలిగొండ నవంబర్ 28 (నిజం చెపుతాం) జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు భూసేకరణ కు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ హనుమంత రావు వలిగొండ మండలంలో రెడ్లరేపాక గ్రామ పరిధిలో ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని గురువారం భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనువుగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తూ ఇట్టి స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు ఉండకూడదని, సర్వే నెంబర్ల వారీగా నివేదిక త్వరితగతిన అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలి జ్ఞాపకశక్తి అద్భుతం



**వందలాది ఫోన్ నెంబర్లు చూడకుండా చెప్పడం ఆమె ప్రత్యేకత**

రాజాపేట,నవంబర్28(నిజంచెపుతాం)

రాజాపేట మండలంలోని కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఇటికాల సుజాత వందలాది ఫోన్ నెంబర్లు చూడకుండానే టకా టకా చెప్పేస్తుంది. ఇప్పటికీ ఆమె ఒక్క ఫోన్ నెంబర్ కూడా ఫోన్లో నమోదు చేసుకోకపోవడం గమనార్హం. మండలంలోని ఉపాధ్యాయులతో పాటు జిల్లా మండల విద్యాధికారుల మొదలుకొని విద్యార్థుల పేరెంట్స్ నెంబర్ సైతం నోటికే చెప్పడం ఆమె ప్రత్యేకత. తన బంధువుల మిత్రులకు ఫోన్ నెంబరు సైతం ఇట్టే చెప్పేస్తుంది. ఎవరి నెంబర్ నైనా ఒకసారి మననం చేసుకుంటే చాలు అట్టే గుర్తుండిపోతుందంటున్నారు. అత్యవసరంగా ఫోన్ నెంబర్ కావాలనుకునేవారు ఈ టీచరమ్మనే అడుగుతుంటారు. అలాగే కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలలో చేరిన తేదీలు ఇతర కార్యక్రమాలు అలవోకగా చెబుతుంటారు. ఈ టీచరమ్మకు ఎంతో అపార జ్ఞాపక శక్తి ఉందని తోటి ఉపాధ్యాయులు పొగడ్తలతో ముంచేస్తుంటారు. ఈమె ప్రస్తుతం డిప్యూటేషన్ పై రేణికుంట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికున్ని పెళ్లి కొడుకును చేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్....



తుర్కపల్లి, నవంబర్ 28(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు నల్ల కరుణాకర్ వివాహం గురువారం నాడు జనగామలో జరుగగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ బుధవారం రాత్రి కర్ణాకర్ నివాసానికి వెళ్లి, వివాహం సందర్భంగా నూతన వస్త్రాలను అందజేసి,పెళ్లి కుమారుడిని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికునిగా గ్రామానికి ఎనలేని సేవలు అందించిన కరుణాకర్ వివాహం సందర్భంగా తన వంతుగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కర్ణాకర్ గ్రామ ప్రజలందరికి నిత్యం అందుబాటులో ఉంటూ తన సేవల ద్వారా పారిశుధ్య రహిత గ్రామాన్ని చేస్తున్న నిరుపేద దళిత యువకున్ని పెళ్లి కుమారుడిని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేరిపోతుల చంద్రయ్య, కోట కరుణాకర్,గ్రామస్థులు దేవుని సత్తయ్య, తొలి చుక్క మల్లేశం, నల్ల కిష్టయ్య, రవి తో పాటు కరుణాకర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పుస్తకావిష్కరణ



డాక్టర్ జె.డి.రాజు విద్యార్థులకు పూలే ఆశయాలను పరిచయం

మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన మహనీయ జీవిత చరిత్రపై ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని గురుకుల విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జె.డి.రాజు పూలే ఆశయాలు, సాధనలను విద్యార్థులకు వివరించారు.

డాక్టర్ జె.డి.రాజు మాట్లాడుతూ, "మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితాన్ని సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కు కల్పించడానికే అంకితం చేశారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, స్నేహసూచిత హృదయానికి నిదర్శనం. పూలే స్థాపించిన తొలి బాలికల పాఠశాల దేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికింది. అణగారిన వర్గాలకు విద్యనే శక్తిగా మారుస్తూ, మహిళా శక్తీకరణకు పునాది వేయడంలో పూలే పాత్ర అపారమైనది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుకుల విద్యార్థులు, అధ్యాపకులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే ఆశయాలను జ్ఞాపకం చేసుకుంటూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ పుస్తకావిష్కరణ పూలే ఆశయాలను పునరుద్ధరించి, సామాజిక సేవకు ప్రేరణగా నిలిచిందని పాల్గొన్న వారు అభినందించారు.

## శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల గాని వెంకటేష్ గౌడ్ నివాళులు



మిర్యాలగూడ, నవంబర్ 28(నిజం న్యూస్). శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే గారి 134వ వర్ధంతి సందర్భంగా, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కిసాన్ సెల్లు అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ ఎంపిటిసి బెజ్యం సాయి గుంజ శ్రీను, జనార్దన్ నాయక్, సిద్ధు నాయకు, బక్కయ్య మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొని, పూల మాలలు వేసి మహాత్మా పూలే గారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మహాత్మా పూలే గారు సమాజంలో కుల వివక్ష, అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త" అని, ఈ కార్యక్రమం నిర్వహించడం చక్కగా ఉందని తెలిపారు.అలాగే, పోలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "మహాత్మా పూలే గారు కలలు కన్న సమాజం నిర్మాణం కోసం మన కాంగ్రెస్ పార్టీ మరియు మన నాయకులు రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తూ, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించడం కోసం కృషి చేస్తున్నారని" చెప్పారు.

## మధ్యాహ్న భోజనం తిని సంతృప్తిని వ్యక్తం చేసిన ఎంఈఓ బాలునాయక్



మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)ఈ రోజు మిర్యాలగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్, ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపేందర్, తావూర్యా గార్లతో కలిసి విద్యార్థులతో భోజనం చేసారు. భోజనం తిన్న అనంతరం, వారు విద్యార్థులకు ఉచిత రుచికరమైన భోజనం అందించడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సక్రమంగా రుచికరమైన భోజనం అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం వారానికి మూడు రోజులు గుడ్లు, మూడు రోజులు రాగి జావాను తప్పకుండా అందించాలని" పేర్కొన్నారు.మరికొన్ని సూచనలు కూడా ఇచ్చారు:మధ్యాహ్నం భోజనం వండే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలనివాడే పాత్రలు, తాజా కూరగాయలు, గుడ్లు శుభ్రంగా ఉండాలనిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముంతాజ్ బేగం, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బెబిరాణి, వెంకటరమణ రెడ్డి, వినోద, కాంతయ్య, పద్మావతి, కరుణాకర్, జానయ్య, లక్ష్మయ్య, స్వామి, జంగయ్య, మీనా, భవాని, సీమా, నస్రీన్, దనమ్మ, రేణుక, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రాథమికంగా విద్యార్థుల భోజన హక్కులు, ఆరోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహన పెంచేందుకు మార్గదర్శకంగా నిలిచింది.

## అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిబాపూలే



-మహాత్మ జ్యోతిబాపూలే కి భారతరత్న అవార్డు ఇవ్వాలి........లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

సామాజిక సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల బాంధవుడు మహాత్మా జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లోని పూలే అంబేద్కర్ సెంటర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ అంటరానితనం,కుల వివక్షతకు వ్యతిరేకంగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని మహిళల విద్య కోసం,అక్షరమే ఆయుధంగా చేసుకుని తన భార్య ను ఒక ఉపాధ్యాయురాలు గా తీర్చిదిద్ది అనేక పాఠశాలలు నెలకొల్పి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు అని అయన త్యాగాన్ని కొనియాడారు. ఆయన స్మారకార్థం నెక్లెస్ రోడ్ లో ఐదు ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలని అంతేకాకుండా పూలే బలహీన వర్గాలకు చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ నరసింహ కొమ్ము శేఖర్ దర్శన్ భారీ అశోక్ యాదవ్ రవికుమార్ వెంకటేష్ శ్రీనివాస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముఖాల్లో ఆనందం నింపిన మిర్యాలగూడ మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలు



మిర్యాలగూడ, నవంబర్ 28(నిజం న్యూస్).

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం వద్ద ఫ్లెక్సీ బ్యానర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదనని మరోసారి రుజువు చేసింది.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ ద్వారా రైతుల ముఖాల్లో ఆనందాన్ని నింపడంతో పాటు, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి గత సంవత్సరంలో మంచి పురోగతి సాధించి మార్కెట్ ఫీజు వసూలులో ప్రభావవంతంగా ముందడుగు వేసింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఇ. వెంకటేశం, ఎస్. రఘుపతి రెడ్డి, బి. మధుబాబు, శ్రీహరి, శ్రీకాంత్, సుజాత, రమ, చెన్నానాయక్, పురం రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి, మిర్యాలగూడ

## మిర్యాలగూడ బీసీ భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించిన బీసీ జెఎసి.



మిర్యాలగూడ 28 నవంబర్(నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బీసీ భవన్లో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ, వర్ధంతి కార్యక్రమాలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ బీసీ జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, కో-కన్వీనర్ దాసరాజు జయరాజు,బంటు సైదులు,కోల సైదులు మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహాత్ముడని అలాగే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన సామాజిక దార్శనికుడు మరియు స్త్రీ స్వేచ్ఛ సాధకుడు సత్యశోధక్ సమ సమాజ స్థాపకుడని తెలియజేస్తూ...కారుచీకట్లో కాంతి పుంజం మహాత్మ జ్యోతిబా పూలే జననం మన భారతదేశానికే శుభకరమని తన జీవితంలో ఎన్నో అవమానాలను ఒడిదుడుకులను ఎదుర్కొని తను అనుకున్నది సాధించే వరకు తన ఉద్యమాన్ని కొనసాగించారని చివరకు 28 నవంబర్1890 వ,తేదీన చివరి శ్వాస విడిచారని కానీ బహుజనుల హృదయాల్లో ధ్రువతారగా ఎప్పటికీ నిలిచిపోతారని మహాత్మ జ్యోతిబాపూలే 134వ,వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరసనగండ్ల ఈశ్వర చారి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,నల్ల మేకల వెంకయ్య,చెవుల వెంకటేశ్వర్లు,పసుపులేటి శ్రీనివాస్,దాస్యం యాదగిరి, హనుమాన్ నాయక్,పోగుల సందీప్,దానిస్,సైదులు,ఎస్కే సర్దార్,తదితరులు పాల్గొన్నారు..

## మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి - బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



మిర్యాలగూడ నవంబర్ 28 (నిజం న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 28: మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి సందర్భంగా స్థానిక బీసీ బాలుర వసతిగృహంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ, "మహాత్మ జ్యోతిబాపూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కుల వివక్షతను ఎదుర్కొన్న సామాజిక సంఘసంస్కర్త. ఆయన ప్రతిష్ఠాన కోసం హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సమాజానికి ఆత్మగౌరవాన్ని చాటే చర్య అవుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన నాయకులు దోనేటి శేఖర్ ముదిరాజ్, అఖిల్, అక్షయ్, ఆదిత్య, మహేష్, సురేష్, శ్రీకాంత్, సింహాద్రి, రాము, వంశీ, మురళి, శ్రవణ్, శివ, దిలీప్, లక్ష్మణ్, రవి, నందు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన పోస్టల్ స్టిక్కర్స్ ఆవిష్కరణ



హుజూర్ నగర్ నవంబర్ 28 నిజం చెపుతాం

నియోజకవర్గ ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామంలో హుజూర్ నగర్ నియోజకవర్గ %ూజ% వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రామ కమిటీ ఎన్నికైన అయినవారు,పెదమాల మరియు గ్రామ కమిటీ అధ్యక్షుడు శివనేని బాలస్వామి కి నిమక పత్రం అందించడం జరిగింది అదేవిధంగా కమిటీ ఉపాధ్యక్షుడు చింతమల్ల నరసయ్య, ప్రధాన కార్యదర్శి గండమళ్ళ వీరబాబు, కార్యదర్శి దాసరి నాగరాజు, కోశాధికారి రెంటాల శివ, సాయి కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, దాసరి గురవయ్య, దాసరి మట్టపల్లి,గండమల్ల సుధాకర్, గోవింద్, కమిటీ సభ్యులు హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన పోస్టల్ స్టిక్కర్స్ ఆవిష్కరించి దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ మాల జాతి ఆత్మగౌరవం కోసం మాల జాతి ఉనికి కోసం ప్రతి ఒక్క మాల బిడ్డ పోరాడాలని అన్నారు. ఎస్సీవర్గీకరణ పోరాట సమితి గ్రామ గ్రామాలు ఘన స్వాగతం పలుకుతూ స్వచ్ఛందంగా కమిటీలుగా ఏర్పడుతూ ముందుకు వస్తున్న మాల జాతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తు వీళ్ళు ఎంత అనేవారికి తగిన బుద్ధి చెప్పే విధంగా మన సత్తా చాటాల్సిన సమయం వచ్చింది అని అన్నారు.

## హుజూర్ నగర్ రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ వేతన అలవెన్సులు తక్షణమే పెంచాలి



టి యన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

హుజూర్ నగర్ నవంబర్ 28 నిజం చెపుతాం హుజూర్నగర్ బుధవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు కి రైస్ మిల్ డ్రైవర్ రెండవ నోటీసు ఇచ్చిన అనంతరం రోషపతి మాట్లాడుతూ గతనెల 31,10,24 నాటికి పూర్తి అయినందున తిరిగి అగ్రిమెంట్ చేయక పోవటం విచారకరం ము అన్నారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గుండేబోయిన ఎంకన్న రామయ్య శ్రీను అంజయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## మధ్యాన్న భోజనం పథకంలో విద్యార్థులకు శుభ్రమైన ఆహారం అందించాలి



హుజూర్ నగర్ నవంబర్ 28 నిజం చెపుతాం

హుజురనగర్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాన్న భోజన పథకం లో ఉపయోగించే బియ్యం, ఇతర ఆహార పదార్థాలు నాణ్యమైనవి వాడాలని మండల నోడల్ అధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి సూచించారు.జిల్లా కలెక్టర్, విద్యాశాఖాది కారుల ఆదేశాల మేరకు హుజురనగర్ పట్టణం క్యాంపు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం వంటశాలను తనికీ చేశారు.ఈ సందర్భంగా వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆహారం ఉండటానికి శు భ్రమైన నీటిని వినియోగించాలని వంటగది సామాన్లు, వంట తరువాత వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. మురుగు నీటిని బయటకు వెళ్ళేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. భోజనం చేసిన తరువాత విద్యార్థులు ప్లేట్లు, చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ ఎం షేక్ మహబూబ్ జానీ, మధ్యాహ్న భోజన పథకం ఇన్చార్జి సత్యనారాయణ,మిడ్ డే మీల్ నిర్వాకులు,సిబ్బంది పాల్గొన్నారు

## రహదారి భద్రత పాటించాల్సిన బాధ్యత ప్రజలందరిది




హుజూర్ నగర్ నవంబర్ 28 నిజం చెపుతాం

రహదారి భద్రతను పాటించాల్సిన బాధ్యత ఎస్సై ముత్తయ్య, ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆధ్వర్యం లో సేఫ్ ఇండియా అనే అంశంపై గురువారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమా దాలను నివారించాలని సూచించారు. స్వయంకృతాపరాధం వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మైనర్ల డ్రైవింగ్ పై పోలీసుశాఖ దృష్టి సారించిందని రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించడంలో పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది అని తెలిపారు. వాహనదారులకు గులాబీ పూలను అందించి హెల్మెట్ ధరించాలని విద్యార్థులు కోరారు. డీన్ ప్రేమ్ సాగర్, ఏఎస్ఐరమేష్,

ఉపాధ్యాయులు, విద్యార్థులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్ నవంబర్ 28 నిజం చెపుతాం

హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్తానిక సాయిబాబా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయిసేవ సమాజ మండలి ఆధ్వర్యంలో కల్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ అర్చన హాజరై కెక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో త్రిపురమల్ల అంజయ్య ఓరుగంటి నాగేశ్వరరావు కొత్త శ్రీనివాస్

## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన సుప్రియ రెడీమేడ్ షాప్ మిర్యాలగూడ వారు

లయన్స్ క్లబ్ ప్రోత్సాహంతో.




నేరేడుచర్ల నవంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్):

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మిర్యాలగూడ సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ షాపు యజమాని అల్లాని సతీష్ సౌజన్యంతో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు 25 మందికి 15వేల రూపాయల విలువైన దుస్తులను క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమదు చేతుల మీదుగా విద్యార్థులకు అందించడమైనది క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో పేద విద్యార్థులకు దుస్తులు అందించడం అభినందనీయం అదేవిధంగా సుప్రియ డ్రెస్సెస్ మిర్యాలగూడ వారి కి కూడా లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నా ము ప్రతి సంవత్సరం సుప్రియ రెడీమేడ్ డ్రెస్సెస్ వారు ఈ విధంగా పేద పిల్లలకు దుస్తులను అందించడం అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ రావిరాల శౌరి పాఠశాల ఉపాధ్యాయులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఎంబాలు ఎడవెల్లి జానయ్య కురివెళ్ల శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు

## 60 కోట్ల రూపాయల నిధులతో రహదారుల నిర్మాణానికిశంకుస్థాపన.



రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ..

నేరేడుచర్ల నవంబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్):ది 29/ 11 /2 024 శుక్రవారం ఉదయం 10 గంటలకు నేరేడుచర్లమండలంలో రాష్ట్రభారీనీటి పారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి 26 కోట్ల రూపాయలతో నేరేడుచర్ల దుపాడు రోడ్డు 20 కోట్ల రూపాయలతో వివిధ గ్రామాల గ్రామీణ రహదారులను బీటీ రోడ్లుగా మంచినీటి సరఫరా అమృత్ పథకం ద్వారా 11 కోట్ల రూపాయలు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు విచ్చేయుచున్నారు.. నేరేడుచర్ల మండలం లో 60 కోట్ల రూపాయల గ్రామీణ రహదారులకు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేయుచున్న మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నేరేడుచర్ల పట్టణ , మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కూడా ఏర్పాటు చేయడమైనది కాబట్టి నేరేడుచర్ల పాలకీడు మండలాల పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## కార్తీక మాసం ఆఖరి గురువారం సాయి మందిరంలో ప్రత్యేక పూజలు భజనలు



గరిడేపల్లి నవంబర్ 28 నిజం చెపుతాం:

మండల పరిధిలోని గడ్డిపల్లి సాయిబాబా మందిరంలో కార్తీక మాసం ఆఖరి గురువారం రోజున గడ్డిపల్లి లింగాల ధూపహాడ్ మేడారం తదితర గ్రామాల భజన బృందాలచే సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమములో గడ్డిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కర్త రామినేని వీరయ్య, కందిమల్ల సైదులు ,లింగాల దుర్గా మహేశ్వరి భజన బృందం, ధూపహాడ్ శ్రీ వెంకటేశ్వర భజన బృందం, వివిధ గ్రామాల భజన బృందాల వారు గుండు వెంకటేశ్వర్లు, కీత సరోజనమ్మ, బిట్టు ధనమ్మ ,పిన్నమనేని విజయలక్ష్మి, చెరుకుపల్లి ధనలక్ష్మి, జూకూరి భాగ్యమ్మ, మల్లెపల్లి లింగమ్మ, ముదిగొండ వెంకన్న, ఎరుకల జయమ్మ, గోకరి రాంభాయమ్మ, బిట్టు కాంతమ్మ కొప్పోలు రంగమ్మ, పిన్నమనేని సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

పెన్ పహాడ్ నవంబర్ 28 నిజం చెబుతాం:



గ్రామీణ అమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు బుధవారం సింగిరెడ్డిపాలెం ఐ.కె.పి సెంటర్ లో హమాలి. రైతు. సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయన మాట్లాడుతూ కాయ కష్టం పడి పనిచేసిన కార్మికులకు సరిపడి కూలి లేక ప్రభుత్వము నుండి సక్షేమ పథకాలు అందకుండా కార్మికులను రోడ్డున పడే పరిస్థితి ఉన్నది కావున ప్రభుత్వాలు కార్మికుల పట్ల స్పందించి తక్షణమే వారికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వైద్య సేవలు అదే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఐ.కె.పి సెంటర్ లో సన్న ఒడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు చేయాలని రైతులకు బోనస్ వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు .జోసన్ .రాజ్య .తేజ. వరుణ్ .జన్య .మరియు .రైతులు. పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న వితరణ దాత కంభం సీతారాం రెడ్డి ఆధ్వర్యంలో..



అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో

నేరేడుచర్ల నవంబర్ 29 ( నిజం చెపుతాం న్యూస్):

శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు 200 స్వాములకు అన్న వితరణ నిర్వహించినటువంటి దాతలు కంభం సీతారాంరెడ్డి నర్సాయిగూడెం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి స్వాములు చిన్నపల్లి శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## సమన్యాయం కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే

కొనియాడిన బీసీ నేత ధనుంజయ నాయుడు.



నేరేడుచర్ల నవంబర్ 29 (నిజం చెపుతాం న్యూస్):

సమన్యాయం కోసం జ్యోతిరావు పూలే నిరంతరం శ్రమించాడని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కొనియాడారు.

సూర్యపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిరావు పూలే వర్ధంతి సభలో పాల్గొన్న లిబీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్ సి,ఎస్ టి మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి యువజన విభాగం మండల అధ్యక్షుడు యల్లబోయిన సింహాద్రి ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న సామాజిక సేవా కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికే భరత్ బుద్ధా సంతోష్ బొల్లం అశోక్,వినయ్- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం .




శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం 28 11 2024న స్థానిక నేరేడుచర్ల పోస్ట్ ఆఫీస్ పరిధిలోగల శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రతినెల నిర్వహించే స్టార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా నవంబర్ నెలలో సేఫ్ ఇండియా కార్యక్రమం శ్రీ చైతన్య పాఠశాల వారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ కమిషనర్ అశోక్ రెడ్డి ఎస్సై రవీందర్ నాయక్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ట్రాఫిక్ నియమ నిబంధన గురించి వివరించారు తదనంతరం నేరేడుచర్ల పట్టణంలో పలు వీధుల్లో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు నాగేందర్ చైర్మన్ శ్రీధర్ విద్యార్థి మేనేజర్ జిఎం సుధాకర్ సుజాత మేడం నాగేందర్ నాయక్ నాగేశ్వరావు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ డిఎన్ విజయ్ కృష్ణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## డ్రైవర్ కు ఆర్థికంగా సాయం అందించిన గ్రానైట్ డ్రైవర్ యూనియన్



గూడూరు ప్రతినిధి నవంబర్ 28 (నిజం చెబుతాం) గూడూరు మండలం సీతనాగారం గ్రామానికి చెందినటువంటి గుండగాని నరేష్ కు ఇటీవల రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చికిత్సకు కుటుంబం గడవడం ఆర్థికంగా ఇబ్బందులు తాలేత్తడం యూనియన్ నాయకులు స్పందించండి జరిగింది. నరేష్ కుటుంబానికి అండగా నిలబడి గ్రానైట్ డ్రైవర్ యూనియన్ తరపు నుంచి 30 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రానైట్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు బండారు మధు, ఆర్గనైజర్స్ ,చిలుకూరి రాజు, అంగడి నరేష్ కమిటీ మెంబర్స్ తాళ్లబద్రం, చిలుకూరు సంపత్, ఆకుల రవి, గంగాపురం వెంకన్న, డి రమేష్ ,సురపు రెడ్డి కొండల్ రెడ్డి ,వీరన్న, శ్రీనివాసు ,కాటంరాజు గూగుల్ బిక్షపతి ఎండి జమీల్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు

## తొర్రూరు ఆర్టీసీ డిపోలో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

తొర్రూర్ నవంబర్ 28 (నిజం చెపుతాం) తొర్రూరు ఆర్టీసీ డిపో లో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి వత్తాసు పలుకుతూ అయ్యప్ప భక్తులు పట్ల దురుసుగా ప్రవర్తించిన తొర్రూరు డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని ఈరోజు బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ (%=వీ%) వరంగల్ గార్కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయడం అవమానకరం అని,ఇది ముమ్మాటికీ యావత్ హైందవ సంస్కృతి సాంప్రదాయాలను,ఆచార వ్యవహారాలను అవమానించడమేనని,కఠిన నియమాలతో ఎంతో నిష్టగా పవిత్ర దీక్షలో ఉన్న అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయడం అయ్యప్ప భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని,దీక్షను అపవిత్రం చేయడమేనని, అయ్యప్ప భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించిన డిపో మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేసిన సిబ్బంది ని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలన లో హిందువులు అడుగడుగునా అవమానాలు ఎదుర్కొంటున్నారని, హైందవ ధర్మాన్ని అవమానించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ఈరోజు తొర్రూరు అయ్యప్ప భక్తుల్లో చైతన్యం వచ్చి డిపో ఎదుట ఆంధోళన చేయడం శుభసూచకం అని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షల నుంచి మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని, అయ్యప్ప భక్తుల కు భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి తొర్రూరు డిపో మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ ఆలయ సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మార్క సునీల్,వీహెచ్పీ వరంగల్ విభాగ్ కార్యదర్శి శ్రీరాం ఉదయ్ కుమార్,వీహెచ్పీ వరంగల్ నగర సహాయ కార్యదర్శి ఎడెల్లీ సందీప్, బీజేపీ తొర్రూరు ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,బీజేవైఎం మానుకోట జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బహుజన మేధావి మహాత్మ జ్యోతిభా పూలే వర్ధంతి



తురు నవంబర్ 28 (నిజం చెపుతాం) ఈ రోజు బహుజన మేధావి, అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు ఆయన కృషి విస్తరించింది. అతను మరియు అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకులు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిభా పూలే వర్ధంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కో-కన్వీనర్ రాయిశెట్టి వెంకన్న ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తొర్రూరు ప్రజాసంఘాల నాయకులు దళిత రత్న నకిరేకంటి కొమురయ్య, సిపిఐ ఎంల్ మాస్ లైన్ కార్యదర్శి కొత్తపెల్లి రవి, ముంజంపెల్లి వీరన్న, తొర్రూరు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాస్ రావు, మాదిగ జాక్ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెల్తురి పూర్ణచందర్, మూల్ నివాసి కారుపాటి లక్ష్మయ్య, విద్యార్థి నాయకులు డా. ధర్మారపు నాగయ్య, అంబెద్కర్ సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు రాయిశెట్టి యాకేందర్, సంఘం మండల నాయకులు మంగళపెల్లి బాలాజీ, చిలుక మల్లేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న బిఆర్ఎస్ దీక్ష దివాస్ కార్యక్రమాలు. మాలోతు కవిత, మాజీ ఎంపీ

### - బిఆర్ఎస్ మైబాద్ జిల్లా అధ్యక్షురాలు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, (నిజం న్యూస్)నవంబర్ 29న దీక్ష దివాస్ సందర్భంగా రేపు చేయు కార్యక్రమాలు గురించి మహబూబాబాద్ మాజీ ఎంపీ ,భారాస జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ కొండబాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ముఖ్య నాయకులు సన్నాహక సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలోమహబూబాబాద్ మాజి ఎంపీభారాస జిల్లా అధ్యక్షులుమాలోత్ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ఇంచార్జ్ కొండబాల కోటేశ్వరరావు,భారాస జిల్లా నాయకులుమర్నేని వెంకన్న,బాణోత్ రవి కుమార్ నాయక్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి,బాలాజీ నాయక్,ఎర్రబెల్లి మాధవి,మంగళంపల్లిశ్రీనివాస్,తేళ్లశ్రీనివాస్,నాయినిరంజిత్, మంగళంపల్లి కన్నా. మహబూబాబాద్ జిల్లామండలాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, మాజీజడ్పీటీసీలు,ఎంపిపిలుముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



చందుర్తి నవంబర్ 28(నిజం న్యూస్):చందుర్తి మండలం ఎనగల్ గ్రామానికి చెందిన పసుల రవి గతంలో విద్యుత్ ప్రమాదంలో మృతి బాధిత కుటుంబానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సెస్ సంస్థ నుండి మంజూరైన ఐదు లక్షల చెక్కును గురువారం బాధితుని తల్లి వెంకవ్వ కు అందజేశారు,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించే జరిగిన నష్టాన్ని సెస్ చైర్మన్ ఛిక్కల రామారావు దృష్టికి తీసుకువెళ్లాగా సెస్ సంస్థ నుండి ఆర్థిక సహాయం మంజూరు అయింది, ఇట్టి చెక్కును ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంకవ్వ కు పంపిణీ చేశారు, ఆర్థిక సహాయం మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, సెస్ చైర్మన్ చిక్కల రామారావుకు సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మాజీ సర్పంచ్ ఎనగంటి శంకర్, నాయకులు తిరుపతి, పసుల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



తొర్రూరు నవంబర్ 28(నిజం చెప్పుతాం) విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగరావు లు అన్నారు. గురువారం మండలంలోని వెలికట్ట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి తహసీల్దార్, ఎంపీడీఓ లు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, ఏ రోజు ఏమి వండుతారో ప్రదర్శనకు ఉంచాలని హెచ్ఎం ఉమాదేవి కి సూచించారు ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ లు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం వల్లే అన్న ముద్దగా మారుతుందని, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఉమాదేవి, శ్రీనుబాబు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైపల్యాలపై వర్క్ షాప్ నిర్వహించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి..

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 28(నిజం న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తో పాటు నర్సంపేట నియోజకవర్గస్థాయిలో యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రరెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా గారు, జిల్లా పాదయాత్ర సహ ప్రాముఖ్ జలగం రంజిత్ గారితో కలిసి పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోయే యాత్ర కార్యక్రమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ తయారు చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో యువ మోర్చా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శులు గుడిపూడి రాధాకృష్ణ మరియు తడుక అశోక్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, నియోజకవర్గ యాత్ర సహ ప్రాముక్ తడుక వినయ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దుగ్గొండి మండలం అధ్యక్షులు నెదురు రాజేందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజేందర్ మరియు గూడూరు సందీప్, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, నల్లబెల్లి యువ మోర్చా అధ్యక్షులు తిరుపతి, యువ మోర్చా నాయకులు సామల ప్రవీణ్ పార్టీ నాయకులు యువమోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు


## జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్-2024 జన విజ్ఞాన వేదిక



రాజన్న సిరిసిల్ల నవంబర్ 28 (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ 13 మండలాల నుంచి 35 టీములు పాల్గొన్నాయి ఒక్కొక్క టీంకు( 8వ తరగతి తొమ్మిదో తరగతి పదో తరగతి నుండి ఒక్కొక్కరిని మొత్తం ముగ్గురు) ముగ్గురు చొప్పున 35 పాఠశాల నుంచి 35 టీములు పాల్గొన్నాయి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అంతేకాకుండా సైంటిస్టులు, డాక్టర్లు ,లాయర్లు, ఉపాధ్యాయులు వివిధ రంగాల్లో వృత్తి నిపుణులు దాదాపు 40 వేల మంది సభ్యులు ఉన్న అతిపెద్ద సైన్స్ ప్రచార సంస్థ అని తెలిపారు మార్వాడి గంగరాజు మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్ శాంతి కోసం సైన్స్ అనే నినాదాలతో 1988 ఫిబ్రవరి 28న భావించిన గత 36 సంవత్సరాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తా ఉంది ముఖ్యంగా పాఠశాలలో విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ ను సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి ఇలాంటి సైన్స్ సంబురాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది అని తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ శాస్త్ర ప్రచారంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని గుర్తించి భారత ప్రభుత్వం 2005వ సంవత్సరంలో అత్యుత్తమ సైన్స్ ప్రచార సంస్థ అవార్డు ఇచ్చి గౌరవించిందని తెలిపారు అంతేకాకుండా జిల్లా స్థాయిలో సెలెక్ట్ కాబడిన నాలుగు టీములు రాష్ట్రస్థాయి డిసెంబర్ 14 ,15 మరియు16 తేదీలలో అదిలాబాదులో జరిగే రాష్ట్ర చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షులు రంగినేని మోహన్ రావు, జిల్లా రాష్ట్ర కార్యదర్శి మార్వాడి గంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జన విజ్ఞాన వేదిక వ్యవస్థకు అధ్యక్షులు చెన్న మాధవుని రామరాజు, జిల్లా ఉపాధ్యక్షులు దేవనపల్లి శ్రీహరి, గంప లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి గౌర్రె రాజలింగం, కులేరు ప్రేమసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లో రామన్నగూడెం... పక్షం రోజులు దాటినా వెలగని వీధి దీపాలు.

ఏటూరు నాగారం (రామన్నగూడెం) నవంబర్28 నిజం చెప్పుతా న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండల కేంద్రం సబ్ డివిజన్ పరిధిలోని ఆది దగ్గరగా ఉన్న రామన్నగూడెం గ్రామంలో గత 15 రోజుల నుండి వీధిలైట్లు వెలుగక ప్రధాన రహదారి వెంట నడిచే బాట చారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని, దారి వెంట నడవాలంటేనే జనం బయపడిపోతున్నారు.రాత్రి వేళల్లో దారి అంత చీకటిగా ఉండడంతో రోడ్డు మీద కుక్కలు,పాములు ,విష పురుగులు తిరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 28(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జి. భాను శ్రీ, వై.యశ్వంత్, డి. అభినవ్ రామ్, ఏ. తనుష్, వి. వెంకట సుస్వర, జి. ప్రత్యూష, పి.ఆరాధ్య, జె.హర్షవర్ధన్, టి.నేష్ కుమార్, పి.దేవాంశ్, జి.నేష్ కుమార్, ఎం.కరుణి, ఏ.శ్రీకా, జి.మేఘన లు ఈనెల 26వ తేదీన జె.ఎన్.ఎస్ గ్రౌండ్స్ హన్మకొండ లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అండర్-8 ,అండర్ -10 , అండర్ -12 కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరిలో జి.భాను శ్రీ మరియు ఏ.శ్రీక లు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తారీఖున మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు గారు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి గారు ఇన్చార్జి రాధా, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, రజిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రమేష్ చంద్ర డిమాండ్:

### - సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ నగర్ లో ధర్నా:



తంగళ్లపల్లి, నవంబర్ 28, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్ ప్రజలకు స్థానిక సంస్థలలో ఓటు హక్కు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం 10:30 గంటల సమయంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ చంద్ర మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా కేసీఆర్ నగర్లో సుమారు 12 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నారని అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ నగర్ కాలనీ వాసులకు బూత్ లు కేటాయించి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. కానీ స్థానిక సంస్థల్లో ఓటు హక్కు కల్పించకపోవడని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కాలనీ వాసుల వద్ద నుండి ఇంటి పనులు, నల్ల బిల్లులు వసూలు చేస్తున్నారని కానీ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మాత్రం కల్పించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల లోని నిరుపేద ప్రజల కోసం మండపల్లి శివారులో కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించారని కెసిఆర్ నగర్ అని ఉండడమే ఇక్కడ ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు.అందుకే ఇక్కడి ప్రజల పైన కక్ష సాధింపు చర్యలు చేపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఓటు హక్కు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కెసిఆర్ నగర్ ను ఏదో ఒక గ్రామపంచాయతీలలో విలీనం చేయాలని అన్నారు. కేసీఆర్ నగర్ లో సుమారు 4 వేలకు పైచిలుకు ఓటర్ల కు ఓటు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ చొరవ చూపి మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేదంటే కాలనీవాసులతో ఓటు హక్కు కల్పించేంతవరకు పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు లక్ష్మణ్, పులి నాగరాజు, హేమంత్, ఎండి బాబా, ముజ్జు, సతీష్ నాగనాథ్, సోహెల్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతుల పండుగకు బయలుదేరిన రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



రేవల్లి మండల రిపోర్టర్ 28 (నిజం చెపుతాం) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈ నెల 28,29,30 తేదీల్లో నిర్వహిస్తున్న “రైతుల పండుగ” లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్, సాగు రంగంలో ఆధునిక యాంత్రీకరణ ఆదర్శ రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది .ఇట్టి కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపు మేరకు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ, వివిధ గ్రామాల పార్టీ నాయకులు వెళ్ళారు, ఈ కార్యక్రమానికి రేవల్లి మండల పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు,ఏ బాలమశయ్య, సుధాకర్ యాదవ్, సురేష్ యాదవ్, కె చందు, సీ శ్రీను, రాజయ్య, కృష్ణ, కుర్మయ్య, రాములు, తల్పునూర్ గ్రామ అధ్యక్షులు నర్సింహా, గోవర్ధన్, రాఘవ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బహుజన ధిక్కార దార్శనికుడు జ్యోతిరావు పూలే



నరసింహుల పేట నవంబర్ 28 రిపోర్టర్ (నిజం న్యూస్) వెనుకబడ్డ, అణచివేయబడ్డ కులాల మార్గదర్శులు అణగారిన ప్రజల హక్కుల కోసం జీవితాలను త్యాగం చేసిన ఆదర్శమూర్తులు కులవివక్షకు గురై దాన్ని రూపుమాపడానికి కంకణబద్దులై కొత్తబాటలు పరిచిన మహనీయులు అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు ఆయన 134 వర్ధంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నరసింహుల పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మతంలో ఉన్న దురాచారాలను నిరసించి అంతటితో ఆగక, దానికి పరిష్కారమార్గంగా విద్యాలయాలు, సత్యశోధక సమాజము, శిశుసదనాలు, వితంతు శరణాలయాలు స్థాపించిన సంస్కారశీలురు అన్నారు. అఖండ భారతదేశం కోసం కలగనేవాళ్ళు, అందులో ఆకలితో అలమటించే జాతులకు బదులు గీతలకు ప్రాధాన్యమిచ్చారు. అందుకనే, నుదుటి గీతను మార్చే విద్య ఆధునిక భారతానికి కావాలనే స్ఫూర్తినిచ్చిన పూలేను బహుజనులు ఆదర్శంగా తీసుకోవాలి. అన్నారు ఈ కార్యక్రమంలో కురంది సురేష్ శివ ఉప్పలయ్య వెంకన్న నరేష్ సర్వన్ తదితరులు పాల్గొన్నారు

## పట్టించుకోని అధికారులు ..జాతీయ రహదారి పై గుంత ను పూడ్చుకున్న స్థానికులు



నరసింహుల పేటనవంబర్ రిపోర్టర్28(నిజం న్యూస్) నరసింహుల పేట మండలంలో పెద్దనాగరం స్టేజి గ్రామ పరిధిలోసంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం తో చేసేదేం లేక సొంత ఖర్చులతో పనులు చేసినారు మురారి రాములు ఇంటి ముందు గుంత లో బైక్ మీద నుంచి కింద పడ్డ వ్యక్తి తన వంతు గా సాయం చేయడం జరిగింది మరియు భు క్యా రవి నిజం రిపోర్టర్, ప్రశాంత్ గార యాకేందర్ కలిసి గుంతును పూడ్చడం జరిగినదినిత్యం ప్రమాదాలు జరుగుతుండటం తో చర్యలుఅధికారుల తీరుపై ఆగ్రహం..ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై పెద్ద నాగారం స్టేజి వద్ద గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటం తో పాటు ప్రమాదాలు జరుగుతుండటం స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు..స్టేజి సమీపంలో ఏర్పడిన గుంత కారణంగా గతంలో ప్రమాదం బారిన పడి వ్యక్తులు మరణించడం జరిగిందని.. గుంత ను తమ సొంత ఖర్చులతో పూడ్చుకున్నారు..జాతీయ రహదారిపై మిగిలి ఉన్న గుంతల పై అధికారులు దృష్టి సారించాలని స్థానిక ప్రజలు,ప్రయాణికులు కోరుకుంటున్నారు

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా... వీధిలైట్లు,స్టాపర్లు ఏర్పాటు చేసిన పోలీసులు







రామగుండం నవంబర్ 28 . (నిజం చెపుతాం) గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో.. గురువారం రోజున, వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని ట్రాఫిక్ ఎస్ఐ. హరి శేఖర్, హెచ్.కె.ఆర్ ఇంచార్జ్ రామకృష్ణ తో కలసి, బ్లాక్ స్పాట్స్ ప్రమాద ప్రాంతాలను సందర్శించారు. రాజీవ్ రహదారిలోని, మునిసిపల్ జంక్షన్, ఆర్ టి సి బస్టాండ్, మంతిని క్రాస్ రోడ్డు వద్ద, ప్రమాద నివారణ చర్యల కోసం వీధిలైట్లు, స్టాపర్లు, సైన్ బోర్డులు సరిచేసి ప్రమాదాల నివారణకు తగిన ఏర్పాట్లు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు అనేక చర్యలు చేపడుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన ఎంసీపీఐ ( యు ) బృందం**

**- రైతుల వరి ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన మిల్లర్లు , అధికారులు**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్28(నిజం న్యూస్ )వరి ధాన్యం కొనుగోళ్ళను త్వరితగతిన వేగవంతం చేయాలని ఎం సి పి ఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా , నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు .గురువారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను ఎం సిపిఐ( యు ) నాయకులతో కలిసి సందర్శించారు . అనంతరం రైతుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి కి అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజుల నుండి మార్కెట్లో ధాన్యాన్ని పోసుకున్న రైతులకు ఇప్పటివరకు కొనుగోళ్లు చేపట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు .ఒకవైపు తేమ పేరుతో కొనుగోళ్లు నిలిపివేత , మరోవైపు గన్ని బస్తాల కొరతతో కొనుగోలు చేపట్టడం లేదని రైతులు వాపోయారు . అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు సంభవిస్తే , ధాన్యాన్ని కాపాడుకోవడానికి టార్పాలిన్ పరదాలు కూడా అందుబాటులో లేవని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు చెప్పారు .రైతుల శ్రమను దోపిడీ చేసుకోవడం అధికారులు మానుకోవాలని వారు హితవు పలికారు .తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాశుక్ ,ఎంసిపిఐ యు పట్టణ నాయకులు బైరబోయిన నరసన్న ,విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు ,ఎండి పాషా ,యువరైతు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు .

# మానుకోట పట్టణంలో ఘనంగా నిర్వహించిన జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28. (నిజం న్యూస్) మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు, గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. సామాజిక ఉద్యమ నాయకులు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని పూలే విగ్రహం వద్ద మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ మహానీయుడు జ్యోతిరావు పూలే గురించి ఘణపురపుఅంజయ్యమాట్లాడుతూ,చదువంటే తెలియని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆ రోజుల్లో స్త్రీ విద్యకు పెద్దపీట వేసే విధంగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి తన భార్య తోటి అనేకమంది స్త్రీలకు విద్యను అందించి స్త్రీలు ఎదుగుదలకు దారి చూపిన మహానేత సంఘసంస్కర్తలు జ్యోతిరావు పూలే అటువంటి వ్యక్తులు స్మరించుకునే హక్కు ప్రతి ఒక్కరు కూడా ఉందని మనం గర్వంగాచెప్పుకోవొచ్చు, ఈనాడు స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారంటే వారు ఆరోజు పోరాటపటిమనే కారణం, బ్రాహ్మణ సమాజాన్ని ఎదిరించి ధిక్కరించి ఎన్నో ఆటుపోట్లు పడి ఆ రోజుల్లో ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే దంపతులు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం స్త్రీలకు పెద్దపిట్ట వేస్తూ అనేక సంక్షేమా పథకాలు అమలు పరుస్తూ.. ఎందరికి ఆదర్శంగా నిలుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాంగనే ప్రగతి భవన్ పేరుని జ్యోతిరావు పూలే భవనగా పెరు మార్చి, ఆ భవనంలో ఒక దళిత ఉపముఖ్యమంత్రి అయినా భట్టి విక్రమార్కకు అంకితం చేసిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని మాట్లాడం జరిగింది.ఈకార్యక్రమంలోపాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ 17వ వార్డు ఇంచార్జ్ బీమా నాయకు 17 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు.అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్టీపీసీసీ ఎస్టి సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, తప్పెట్ల బాబురావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి హారున్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శిలు బొల్లు రాజు, బండారు చిరంజీవి, టౌన్ ప్రెసిడెంట్ ఐ ఎన్ టి యు సి మాందాటి శ్రీనివాస్, మైనార్టీ సంఘం నాయకులు, ఎండి నాజర్ ఫయాజ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ నిమ్మల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం వీరన్న, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షరాలు భూక్య విజయలక్ష్మి మహిళా నాయకులు రాజమ్మ సరస్వతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ సింగ్, దండం వెంకన్న రామనుబోయిన



వీరన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ టౌన్ ప్రెసిడెంట్ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు శివ యాదవ్,గడిపల్లి చరణ్ 12 వ వార్డు ఇంచార్జ ఆవుల సతీష్, గాంధీ పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావిశెట్టి శేఖర్ రామకృష్ణ, బావుసింగ్,13వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సంతోష్, నల్లమాష రవీందర్, రాజేష్, వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిశాల వెంకన్న, షాకుల అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున విద్యాలయం నందు షీ టీం, ఏ హెచ్ టి యు, భరోసా అవగాహన సదస్సు".

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, (నిజం న్యూస్)మహబూబాబాద్ ఎస్పీ,సుధీర్ రాంనాథ్ కేకన్, ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ,నాగార్జున విద్యాలయం, కురవి, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చునిమహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. నాగార్జున విద్యాలయం కురవి మహబూబాబాద్ లో దాదాపు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు.విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగాప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు.మా షీ టీం మొబైల్ నెంబర్స్ వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 ,790 11 42 009 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొరవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ - విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తత గా ఉండాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరీ పార్ట్ టైం జాబ్స్ ,విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డు అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్ పేర్లతో సైబర్ మోసాలు మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి తక్షణం కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు.మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుంది ,విద్యార్థులు ఎలా జాగ్రత్తగా ఉండాలి



అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వ్యవహరించారు.భరోసా భరోసా యొక్క విధులు ఫోక్సో చట్టాలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి భరోసా లాయర్ సాహిత్య వివరించారు.ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవి సార్ ర సీనియర్ మరియు వారి అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,భరోసా స్టాప్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనవిజ్ఞాన జిల్లా చెకుముకి సైన్స్ సంబురాలు

ఏటూరునాగారం(ములుగు) నవంబర్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జెవివి రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య ముఖ్య అతిథి గా ములుగు జిల్లా అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి హాజరై కార్యక్రమం ను ప్రారంభించారు.జిల్లా లోని అన్ని మండలం ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది కొండ చెంచయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ వైఖరుల ను పెంపొందించేలా జానవిజ్ఞాన వేదిక ఇలాంటి కార్యక్రమం లు నిర్వహిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ అనేక రౌండ్ లలో నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికయినా వారిలో జిల్లా పరిషత్ పాఠశాల విభాగం నుండి పస్రా నాగారం స్కూల్ ప్రైవేట్ పాఠశాల ల విభాగం లో సేంట్ మేరీ స్కూల్ పస్రా రెసిడెన్సియల్ స్కూల్ విభాగం నుండి ఎమ్ జె పి వెంకటాపూర్ (ములుగు )తెలుగు మీడియా విభాగం నుండి నల్లగుంట పాఠశాల లు ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికయ్యాయి.తరువాత డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ అవగాహనా కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏటూరునాగారం లోని ప్రముఖ వైద్యుడు వరప్రసాద్ రావు జె వివి ములుగు జిల్లా అధ్యక్షులు



కోయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వినర్ పల్లె నాగరాజు, కో కన్వినర్ పోడేం సమ్మయ్య, పత్రీ కిరణ్ జె వివి కోశాధికారి నాగేందర్ సంస్కృతిక శాఖ కన్వినర్ రేలా విజయ్ మహిళా సమతా విభాగం కన్వినర్ యమున, రజిత కన్నాయిగూడెం ఏం ఈ ఓ శ్రీనివాస్లు, ఏటూరునాగారం హెచ్ ఎమ్ వాసం సాంబశివరావు ఎస్ ఎఫ్ ఐ జిల్లా బాద్యుడు రవి డి వై ఎఫ్ ఐ జిల్లా బాద్యుడు ప్రవీణ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనల కార్యక్రమం నిర్వహణ

**- జూనియర్ కళాశాల మైదానం నుండి ర్యాలీ ప్రారంభం.**

**- డి ఎల్ ఆర్ గార్డెన్ లో కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం.**

**- ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నేడు జిల్లా కేంద్రం లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనలు నిర్వహించడంజరుగుతుందనీ, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ గార్డెన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమయి, డి ఎల్ ఆర్ గార్డెన్ చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు నుండి రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లా కు విచ్చేసి వివిధ



కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, ఎం పి ఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల

## - నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు



భద్రాచలం నవంబర్ 28 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నాణ్యమైన విద్యా ప్రమాణాలను అందించడంలో, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు ప్రశంసనీయంగా ఉందని నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి (శ్రీనివాసరావు) అన్నారు.గురువారం నాడు నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల గుర్రాల బైలు, మండల ప్రాథమికోన్నత పాఠశాల లచ్చి గూడెం, మండల ప్రాథమిక పాఠశాల నాగన గుంపు,మండల ప్రాథమిక పాఠశాల పౌలూరిపేట, మండల ప్రాథమిక పాఠశాల సింగవరం పాఠశాలలను ఆకస్మికంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిఆర్పి తో కలిసి సందర్శించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉండి ఇంగ్లీషులో మాట్లాడటం, ఇంగ్లీషులో చదవటం చూసి బృందం ఆనందం వ్యక్తం చేసింది.విషయాల వారిగా విద్యార్థులను వివరాలు అడిగితెలుసుకున్నారు. తెలుగు,ఆంగ్లము, గణితం అంశాలలో విద్యార్థులు స్పందించిన తీరు సంతృప్తికరంగా ఉందని అన్నారు.మధ్యాహ్న భోజన పథకం వంటశాలను సందర్శించి, వంటవారితో సంభాషించి, పలు సూచనలు అందించారు. స్కావెంజర్ తో ముచ్చటించారు. కిచెన్ గార్డెన్ నిర్వహణ నిర్వహించిన తీరును అభినందించారు. కిచెన్ గార్డెన్ నిర్వహిస్తున్న తీరు అత్యంత ఆదర్శనీయమని అన్నారు. మరిన్ని ఔషధ మొక్కలను పెంచాలని సూచించారు పాఠశాల రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్ల నిర్వహణ, రన్నింగ్ వాటర్ పనితీరు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ హెచ్. శ్రీనివాసరావు, ఎస్ శ్రీ,నివాస్ రావు,వీరన్న, జయవర్ధన్, , పొదయ్య,రాంబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

# పిల్లల హక్కులను కాపాడటం తల్లిదండ్రులుగా మన బాధ్యత




బోనకల్: నవంబర్ 28. నిజం చెపుతాం: పిల్లల హక్కులను కాపాడటం తల్లిదండ్రులుగా మన బాధ్యత అని తహసిల్దార్ పున్నం చందర్ అన్నారు. బోనకల్ లోని రైతు వేదిక నందు ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో పిల్లల విద్య మరియు రక్షణ అనే అంశంపై పిల్లల తల్లిదండ్రులతో, కమ్యూనిటీ సభ్యులతో మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని బాల్యవివాహాల విషయంలో ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించమని అలాంటి సందర్భాలు ఎవరికైనా తెలిసినట్లయితే 1098 లేదా 100 నెంబర్ కానీ లేదా గ్రామస్థాయి అధికారులకు గానీ తెలియజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా పిల్లలందరూ బడిలో మాత్రమే ఉండాలని పిల్లలను పనికి తీసుకెళ్లడం కూడా నేరమని ఆయన తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తమ సొంత పనులకు కూడా వినియోగించుకోవద్దని పూర్తిస్థాయిలో పిల్లల యొక్క చదువు, వారి యొక్క అభివృద్ధి పైన దృష్టి సారించాలని అన్నారు. పిల్లల హక్కుల కోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థ ను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులే మొదటి గురువులని వారి తర్వాత స్థానం పాఠశాల టీచర్లదని అన్నారు. పాఠశాలలో జరిగే పాఠశాల అభివృద్ధి కమిటీలలో అదేవిధంగా పేరెంట్ టీచర్ మీటింగ్లలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా విధిగా పాల్గొనాలని ఆయన సూచించారు ప్రస్తుత సమాజంలో లింగ వివక్షతకు తావులేకుండా బాలబాలికలు అందరూ కూడా సమానమేనని ఆ విధంగా పిల్లలను ప్రోత్సహించినట్లయితే బాలలతో పాటుగా బాలికలు కూడా అన్ని రంగాలలో ముందుకు పోగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, సంస్థ సిబ్బంది కరుణ, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, మౌనిక, దేవమణి, ఉష పాల్గొన్నారు

# రండి.కదలి రండి.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలారా




భద్రాచలం నవంబర్ 28 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా కే.టీ.ఆర్ పిలుపుమేరకు వనమా వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడమైనది.ఈ యొక్క బైక్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, పాల్గొంటారు.కావున బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు అందరూ ఉదయం 9:00 గంటల కల్లా సూపర్ బజార్ సెంటర్లోని రైల్వే స్టేషన్ కు చేరుకోగలరు.

# రానున్న పంచాయతీ ఎన్నికలకు సారపాకను మేజర్ పంచాయతీగా గుర్తించాలి



– మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం రానున్న పంచాయతీ ఎన్నికల్లో సారపాక మేజర్ పంచాయతీగా గుర్తించాలని అదేవిధంగా రానున్న మూడు నెలల్లో జరగబోయే పంచాయితీ ఎన్నికలతో పాటు సారపాక పంచాయతీ ఎన్నికలు కూడా జరపాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ కోరుతుంది అదేవిధంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలకమండలి లేకపోవటం వల్ల గ్రామంలో అభివృద్ధి నోస్కోవటం లేదని ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఇంటి పన్ను అట్లానే ఇల్లు కొనుక్కున్న స్థలం కొనుక్కున్న వారి పేర్లు మార్చుకోవాలన్న రిజిస్టర్లో నమోదు కావడం లేదని స్థానికంగా ఉన్న సమస్యలు కూడా పరిష్కారం కావటం లేదని అందుకు ప్రభుత్వం సారపాక మేజర్ పంచాయతీగా గుర్తించాలని ఇప్పటికే భద్రాచలం మండలం గా గుర్తించి మేజర్ పంచాయతీగా ప్రభుత్వం గుర్తించిందని 67 జీవో నెంబర్ని తీసుకొచ్చిందని దాని ద్వారాగా పంచాయతీ ఎన్నికలు కూడా జరిగే అవకాశం ఉంది కాబట్టి సారపాక పంచాయతీ కూడా ఎన్నికల జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం

# అధికారం ఉన్నా లేకున్నా భారత కమ్యూనిస్టు పార్టీ శాశ్వతం

## - భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత నమోదు కార్యక్రమం
## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం బుధవారం రాత్రి అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశం కాసబోయినశ్రీనివాస్,అధ్యక్షతన జరిగిందిఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ మల్లెలమడుగు గ్రామంలో, పేదలకి బడుగు బలహీన వర్గాలకు వేలఎకరాలు భూమి పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని, ఈ గ్రామాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో రోడ్లు, విద్యుత్తు, స్కూల్స్, అభివృద్ధి నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిందని వారు గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని , పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఒకప్పుడు మొండికుంట, మల్లెలమడుగు,గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉండేదని నేడు నాయకుల్లో కూడా స్వార్థం ఎక్కువైందని అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని వారన్నారు. అనంతరం, మల్లెలమడుగు శాఖ సమావేశంలో 20 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, కార్యకర్తలు అందరూ సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇవ్వడం జరిగింది,, ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుకమటం సురేష్,నెల్లిపాక సొసైటీ డైరెక్టర్,కోడి వెంకన్న,సిపిఐ పార్టీ మండలసహాయ కార్యదర్శులు,దంతాల జగదీష్,కమటం వీరన్న, బుర్ర యాదయ్య,చిలకమర్రి అయోధ్య,ఆకుల అంజయ్య,దంతాల రామయ్య, కాసమల్ల మల్లయ్య, తోట సాంబశివరావు, కంట శ్రీనివాస్,సహదేవ్,సిపిఐ పార్టీ కార్యకర్తలు,తదిరులు పాల్గొన్నారు...

# కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ్ ముక్తి భారత్ కు ఎయిడ్ సంస్థ మద్దతు

## -డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: నవంబర్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ రహిత భారతదేశాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించిన నేపథ్యంలో పాలివివాహాలకు వ్యతిరేకంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ సంస్థ ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు అవగాహన సదస్సులు జిల్లా యంత్రాంగం తో పాటు నిర్వహిస్తోంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహముత్ భారత్ ప్రచారాన్ని నిన్న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రారంభించిన విషయం విధితమే అదే సమయంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కూడా జిల్లా స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా 400కు పైగా జిల్లాల్లో పనిచేస్తున్న 250 కి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవోల పార్ట్నర్లు జాతీయ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలో ఎయిడ్ సంస్థ భాగస్వామిగా ఉంది బాల్యవివాహాలను నిర్మూలించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి నవంబర్ 27న బాల్ వివాహ ముక్తుభారత్ ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసింది దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం ఒక్కరోజే 25 కోట్ల మంది చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా బాలివివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఆవిష్కరించడం జరిగిందిఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 గ్రామాలలో బుధవారం రాత్రి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మహిళలు స్థానిక అధికారులు యూత్ అంతా కలిసి క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారని ఇది జిల్లా వ్యాప్తంగా జరగాలని అప్పుడే బాల్యవివాహరహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను మనం చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహరహిత భారతదేశం అనే ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ కూడా ఇందులో భాగస్వాములు అయి మద్దతు తెలపాలని ఎవరైనా బాలివివాహం చేస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా డయల్ 100 కు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు బాల్య వివాహం చేయడం అనేది శిక్షారమైన నేరం కాబట్టి ఇకపై ఏ ఆడపిల్ల కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామని భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు.

# దైవ భక్తితో పాటు దేశ భక్తి అవసరం

## - మన సంస్కృతి సంప్రధాయం మరువ కూడదు
## హరి భక్త పారాయణు రాలు శ్రీ మతి అనుసుజ మాతాజీ గ



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి నవంబర్ 28(నిజం చెపుతాం )నేటి సమాజం లో ప్రతి ఒక్కరూ దైవ భక్తి చేస్తూ దేశభక్తి దేశ సంప్రదాయం మరిచి విధేశి సాంస్కృతి మోజులో పడి పథనానికి దారులు వెతుకు తున్నారు అని గాద్గి బాల్కి నివాషులు హరిబక్త పారాయణు లు శ్రీమతి శ్రీ అనుసుజా రాజ్ రెడ్డి గారు అన్నారు.బుధవారం నాడు నారాయణ ఖేడ్ లో పోట్పల్లి నర్సారెడ్డి గారి గృహములో ఏర్పాటు చేశిన శ్రీ శ్రీ శ్రీ సంత్ జ్ఞానేశ్వర్ మహారాజ్ గారి సమాధి సోహల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భజన కార్యక్రమంలో ఆమె కీర్తన ప్రవచనం చేశారు ఈ సందర్భంగా ఆమె ప్రవచనం చేస్తూ.ప్రపంచలోఉన్న అన్ని దేశాలకన్నా భారత దేశం గొప్పది అని ఎందుకు అంటారు. ఎందరో మహాయోగులు. పుణ్య పురుషులు.సాదు సంతులకు జన్మనిచ్చిన దేశం మన దేశం ఇలాంటి దేశపు ఒడిలో పుట్టడం మన అదృష్టం యావత్ ప్రపంచం లో లేని సంపద. సంస్కృతి. మన దేశంలో ఉన్నాయి. వీటిని రక్షించడానికి. జన జాగృతం చేయడంకోసం ఎందరో సాదు సంతులు. మేధావులు తమ సర్వస్వము దారపోషి మనకు అందించారు.కానీ నేడు మనము అది మర్చిపోతున్నాము.దీనిని కాపాడడం కోసం సంత్ జ్ఞానేశ్వర్ మహారాజ్.తుకారాం మహారాజ్. సంత్ ఏకనాథ్ మహారాజ్. జనాభాయి.ముక్తా బాయి.నుండి మొదలు కొని నేటివరకు ఎందరో మహను బావులు సాధు సంతులు మనకు కూడా ఆ విషయాలు చెపుతున్నారు. కానీ నేను చెప్పేది ఒక్కటే పూజలు చేయడం.వ్రతాలుచేయడం. గుడుల చుట్టూ తిరగడం కాదు. వారు చూపించిన మార్గంలో నడవడం ముఖ్యం ముందు దేశం. ప్రంతం. సాంస్కృతి సంప్రదాయం అన్నారు.రామాయణం. భారతం.. భగవత్ గీతా. పోతిలు. పురాణ పుస్తకాలు. పూజించడం కాదు అందులో ఏముందో అది ఆచారించాలి. అదృస్టాన్నీ నమ్ముకోకండి. మీకర్మని నమ్ముకోండి. ధర్మం వైపు నడిస్తే ఆ ధర్మంమిమ్మల్ని కాపాడుతుంది. చరిత్రలో అదే జరిగింది. రామాయణం. భారతం. బాగావాతం. కాకుండ. మహాయోగుల జీవిత సత్యాలు కూడా అంతే. జ్ఞానయోగి సంత్ జ్ఞానేశ్వర్ మహారాజ్ గారు 22 ఎల్లకే జీవిత జ్ఞానం నేర్పారు. కావున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉంటూ తమ కుటుంబం సమాజంలో మన సంప్రదాయం. సాంస్కృతి మరుగున పడకుండా అందరు ఒక్కటిగా ఉండి కాపాడ వలసిన బాధ్యత ఈ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరి పైన ఉన్నాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక భజన మండలి సభ్యులు.ఉద్దీర్ భజన మండలి. భక్తులు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాసటగా నిలవడం అభినందనీయం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 28 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం నిజంగా అభినదనీయం అని హిందూపురం ఎమ్మెల్యే సిని నటుడు బాల కృష్ణ అన్నారు.నాచారం హైపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ మందిర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల ఆదివారం 30న మెగా రక్తాన శిబిరం

## - గురుస్వామి కే శివానంద్.మోహన్ గౌడ్



సంగా రెడ్డి.నారాయణ ఖేడ్ ప్రతి నిధి నవంబర్ 28( నిజం చెపుతాం కార్తీకమాసం పుణ్య పవిత్రమైన మాసం లోకరక్షకుడు ఆ పరమ శివుని దీవెనలు. మణికంఠ స్వామి వారి అనుగ్రహం తో మన నారాయణ ఖేడ్ పట్టణం లోని శ్రీ రామ మందిరంలో మెగా రక్త దాన శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కాబట్టి రక్త దాతలు ముందుకొచ్చి. రక్త ధానం చేశి ఆ మణ్ణికంటుని దీవెనలు పొంది ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయగలరని గురు స్వామి కే శివానంద్ మోహన్ గౌడ్ గార్లు కోరారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు స్వాములు పాల్గొన్నారులి స్థలం: శ్రీరామ మందిరం సమయం: మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండిసాంప్రదించు చరవాణి నెంబర్ 63050 43932 94408 80989

# జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారిని అభినందించిన ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి నవంబర్ 28(నిజం చెపుతాం) జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మహారాష్ట్ర నాందేడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టి ఎంపీ అభ్యర్థి బలవంత్ రావు రవీందర్ చవాన్ గారి గెలుపులో కీలక పాత్ర పోసించినందున ఈరోజు పార్లమెంట్ లో ప్రియాంక గాంధీ, బలవంత్ రావు రవీందర్ చవాన్ గార్ల ప్రమాణస్వీకారం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారికి రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్,) మౌలిక వసతుల సదుపాయం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, నవంబర్ 28 (నిజం చెబుతాం)మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ ద్వారా మంజూరైన సిఎస్ఆర్ నిధులతో మరమ్మత్తులు పూర్తవడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ జనరల్ మేనేజర్స్ కే శ్రీనివాస్, సిహెచ్ విశ్వనాథన్, కందుకూరి రవి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ముందుకు వచ్చి సహాయం చేసిందని, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క పనుల అంచనా విలువ రూపాయలు 21 లక్షలు, ఈ నిధులతో పాఠశాల యొక్క ప్రహరీ గోడ, నీటి పంపు, రంగులు, టాయిలెట్స్, మెయిన్ గేటు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, సిబ్బంది, బెల్ కంపెనీ ఫైనాన్స్ హెడ్ బి.శ్రీనివాస్ రావు, ఎంప్లాయ్స్ యునియన్ ప్రెసిడెంట్ సౌందర్ రాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలు కుమార్ సింగ్, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, వెంకటాచారి, భూపతి అశోక్, చంద్ర మోహన్, ఉల్లెం బాలరాజు, నవీన్ గౌడ్, కొయ్యడ జైపాల్, జ్యోతి, శాంసన్, సంతోష, అశోక్ రెడ్డి, బాల్ నరసింహ, నిసార్ అహ్మద్ గోరి, వసంతరావు, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే వర్ధంతి పూలమాల వేసే నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్నవంబర్ 28,( నిజం చెబుతాం)నవాజంలో కులవివక్ష, అసమానతలు రూపుమాపడానికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, మహిళా విద్యను ప్రోత్సాహించిన మార్గదర్శి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పరితపించిన మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా సైనిక్ పూరి లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

# ఆహారభద్రత పై ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించి, విస్తృత తనిఖీలు చేయాలి

## - ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షుడు గౌని నాగేశ్వర్ రెడ్డి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28 ( నిజం న్యూస్)మధ్యాహ్న భోజన పథకం అమలులో మరియు గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గౌని నాగేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆధీనంలో నడిచే హాస్టళ్ళు, గురుకులాలలో ఆహార భద్రతను పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హాస్టళ్ళు, గురుకులాలు, మరియు పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయాలపై జిల్లా కలెక్టర్లు తరచుగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు. నిజానికి హాస్టల్లు, గురుకులాలలో పెట్టే ఆహారాన్ని వార్డెన్లు, ప్రిన్సిపాల్ లు ముందుగా తిని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలని అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుచి చూసి తర్వాత విద్యార్థులకు వడ్డించాలన్నారు. విద్యార్థులకు నాణ్యత, శుభ్రత లేని ఆహార పదార్థాలను అందిస్తున్న యాజమాన్యాలపై ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి హేమ సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపల్లి సువర్ణ, మమ్మద్ మైనుద్దీన్, సంయుక్త కార్యదర్శి మసి పవన్, ప్రచార కార్యదర్శి కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మాల వేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 28 (నిజం చెబుతాం)మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మల్లాపూర్, ఎలిఫెంట్ సర్కిల్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రకు చెందిన ప్రముఖ భారతీయ సామాజిక సంస్కృత ఆలోచనపరుడు మహారాష్ట్రలోని సతారాలు జన్మించిన పోలీస్ సామాజిక అసమానతలు కుల ఆధారిత వివక్షను రూపు మాపడానికి చేసిన కృషిని అట్టడుగు వర్గాలను స్త్రీలు దళితులను ఉద్ధరించడానికి అతను తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు

# అభివృద్ధి భాటలో పేట వ్యవసాయ మార్కెట్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28 ( నిజం న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఏ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి భాటలో నడుస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా పేట మార్కెట్ కు 5,01,40,206/- (ఐదు కోట్ల ఒక లక్ష నలభై వేల రెండు వందల ఆరు రూపాయల) ఆదాయం వచ్చిందని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా వ్యవసాయ మార్కెట్ లో తమ పంటలను అమ్మి లాభపడవలసిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 500 రూపాయల వరి బోనస్ నువినియోగించుకోవాలని రైతులకు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ లో అధికంగా వరి(హంస, సోనా) కందులు (ఎర్రవి, తెల్లవి) క్రయ విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు.

# శివరాజ్ దేశాయ్ మాజీ జెడ్ పి టి సి అంతిమయాత్రలో పాల్గొన్న పోచారం కాసుల బాలరాజ్



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 28 (నిజం చెపుతాం న్యూస్) బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాజ్ దేశాయ్ గారు మరియు వారి కుమారుడు రాజు దేశాయ్ గార్లు నిన్న కారు ప్రమాదంలో మృతి చెందడంతో ఈరోజు శివరాజ్ దేశాయ్ గారి స్వగ్రామం బస్వపూర్ కి వెళ్ళి పార్థివదేహాలకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు , పోచారం సురేందర్ రెడ్డి శివరాజ్ దేశాయ్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకుని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న పోచారం శివరాజ్ దేశాయ్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు,అనంతరం శివరాజ్ దేశాయ్ గారి అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం తో ఉన్నారు

# దీక్షా దివాస్ కార్యక్రమం నిర్వహణ పై సన్నాహక సమావేశం

## - ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్య క్రమం విజయవంతం చేయాలి. మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి.




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 28 ( నిజం న్యూస్)ఈ నెల 29వ తేదీనతెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు కావున ఈ నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో బుధవారం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు యస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ, దీక్ష దివాస్ జిల్లా ఇంచార్జ్ కోటి రెడ్డి జిల్లా పార్టీ నాయకులతో కలిసి దీక్షా దివస్ పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం అని అన్నారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పదాదికారులు, పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్ , సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతీరావ్ పూలే వర్ధంతి వేడుకలు

## - పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి,
## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినవ జ్యోతిరావుపూలేగా అభివర్ణించిన ఎంపీఆర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్నవంబర్ 28 (నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చిల్కానగర్ నాలుగు రోడ్ల కూడలి లో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. బీసీ కుల గణన చేపట్టి అభినవ పూలేగా సేవ చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ లూకాస్ ,అకిటి ఆగం రెడ్డి, కొంపల్లి బాల్‌రాజ్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు ముల్కపల్లి రాజేష్, శ్రీకాంత్ గౌడ్, నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి ,అమర్, సత్యం, బొట్టు రాజేష్ , నవీన్ యాదవ్ కుమార్ సుబ్బారెడ్డి గీత విజయ ప్రేమలత సమత జ్యోతి సంధ్య గండికోట గణేష్ , దండుగల శంకర్ , జగదీష్ శ్రీరాములు , రాధా క్రిష , సాయిలు,సుబ్బారావు, డేవిడ్ , బియం కిరణ్ , శివ , శేఖర్ , ఫన్నీ కుమార్ , వెంకటేశ్వర్లు, కిరణ్ , సోనా,పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు పురుగుల అన్నం గతి అవుతుంది

## - చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 28( నిజం చెపుతాం న్యూస్) నారాయణపేట జిల్లా మగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురైన సంఘటన చాలా బాధాకారం వారం రోజుల్లోనే మూడుసార్లు ఒకే పాటల శాలలో జరగడం మొదటిసారిగా ఫుడ్ పాయిజన్ అయినప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, %ఎవశీ%, మధ్యాహ్నం భోజనం పెట్టె వారిని తొలగించడం జరిగింది మరలా అదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో నారాయణపేట జిల్లా కలెక్టర్ గారు %ఎవశీ% మరియు సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడం జరిగింది ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టల్లో, గురుకులాలలో తరచుగా జరుగుతున్నాయి ఈ విషయంపై స్వయంగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వేములవాడలో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలలో, హాస్టల్లో నాణ్యమైన భోజనం అందడం లేదని చెప్పారు నాసిరకం బియ్యం, కూరగాయలు పెట్టడం వల్లనే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ వార్తలు ప్రతిరోజు పేపర్లో మరియు టీవీల్లో చూస్తున్నానని అంగీకరించారు ఇలాంటి సంఘటన తరచుగా జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ మాత్రం సీఎం రేవంత్ రెడ్డి గారి దగ్గరే ఉండడం ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా ఏర్పాటు చేయలేదు రాష్ట్రంలో విద్యార్థులకు ఉడకని అన్నం,బియ్యం లో తెల్లా పురుగులు,కుళ్లిపోయిన కూరగాయలు,కోడి గుడ్లు, పసిపోయిన పప్పు, పాడైపోయిన సాంబారు,ఉకుమ్మ లో ఈగలు,చేట్నీలో బొద్దింకలు కాలం చెల్లిన పదార్థాలు తెలంగాణ లో ఇలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి వంట గదిలో శుభ్రంగా ఉండవు, వంట పాత్ర లు సరిగా కడగారు ఏటుచేసిన అపరిశుభ్రత, దుర్గదం మమ్మల్ని ఎవరు అడుగుతారు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు మేము పెట్టిందే తినాలి అన్నం పెట్టడమే గొప్పగా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు పేద పిల్లలు కదా పట్టించుకునే వారు కరువయ్యారు విద్యార్థుల ప్రాణాలు పోతున్న అధికారులు మాత్రం కదలడం లేదు వందల సంఖ్యలో విద్యార్థులు హాస్పిటల పాలవుతున్నారు ఇప్పటివరకు కొంత మంది విద్యార్థులు కూడా చనిపోయారు ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్న అధికారుల నిర్లక్ష్యం మాత్రం క్లియర్ గా కనిపిస్తా ఉంది పేద విద్యార్థులకు భోజనం పెట్టని ప్రభుత్వం ఎందుకని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు ప్రభుత్వ అధికారుల పిల్లలు, ముఖ్యమంత్రి మరియు మంత్రుల పిల్లలకు ఇలాంటి భోజనమే తింటూన్నారా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను

# జిహెచ్ఎంసి కమిషనర్ ఇలం బర్తి నీ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించమని కోరిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 28 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ నూతనంగా జిహెచ్ఎంసి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఇలం బర్తి కి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ చిల్కానగర్ డివిజన్ కి పలు అభివృద్ధి పనులకు నిధులుకేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తాలో పాద చరులకి రోడ్డు క్రాసింగ్ కి చాలా ఇబ్బందికరంగా మారిందని సర్వే ఆఫ్ ఇండియా సిగ్నల్ పాయింట్ వద్ద ఫుటోవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా ట్రంక్ లైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. చిలుక నగర్ డివిజన్ లో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసించే ప్రాంతం కాబట్టి డివిజన్లో ఒక మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. పైన ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరలో దశలవారీగా నిధులు సాంక్షన్ చేస్తానని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలం బర్తి హామీ ఇవ్వడం జరిగింది.

# మల్లికార్జున స్వామి ఆలయ పాలకమండలి సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 28 (నిజం చెబుతాను)గురువారం రామంతాపూర్ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నందు పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలయ పునర్నిర్మాణం , కళ్యాణమండపం, ఆలయ భూముల విషయం చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరేందర్ ఆలయ చైర్మన్ నామ్ రాజి రెడ్డి, ఇ.సతీష్ గౌడ్ , బొడ్డు.బాలయ్య ముత్యాల జంగయ్య,మోగిలి.లింగం యం.శోభ,ఆలయ పూజారి మోత్కురి శేఖర్ బాబు శర్మ పాల్గొన్నారు.

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




## - ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు
## - మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ నవంబర్ 28 నిజం న్యూస్ ఉచిత వైద్య శిబిరాలు పేదల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతాయనివైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నేడు మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారుప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగాజీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారంతీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి సుమలత,సూపర్వైజర్ లక్ష్మీ కుమారి, హెచ్ఈఓ కృష్ణ, ఏఎన్ఎం లలిత, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఆశ కార్యకర్త వెంకటరమణ, సంస్థ సహా కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర డోనికెన ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా... గోదావరి నదిమ తల్లికి మహా హారతి



రామగుండం నవంబర్ 28. (నిజం చెపుతా%శీ%)సమ్మక్క సారలమ్మ జాతర స్థలంలో.. గోదావరి తీరాన ఘనంగా గోదావరి నదిమతల్లికి మహా హారతి కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించడం జరిగింది. హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో... నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి అధ్యక్షులు డా,శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గైనకాలజిస్ట్ డా, లక్ష్మీ వాణి, డెంటిస్ట్ రమ్య చిరంజీవులు నదిమ తల్లి హారతుల కార్యక్రమం లో పాల్గొని హారతులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ... నదులు పూజనీయమైనవని భారతీయ సంస్కృతిలో ప్రకృతిలోని ప్రతిదీ. భగవత్ స్వరూపముగా భావిస్తుంటారని ప్రాణం ఉన్నను ప్రాణం లేకపోయిననూ రాయి, రప్ప, చెట్టు ,పుట్ట ను పూజించడం భారతీయ సనాతన ధర్మంలో అంతర్భాగమని, ఆ విధంగా నదీ జలాలను పూజించే సంస్కృతి రుగ్వేదము నుండి, భారతీయులు అవలంబిస్తూ వస్తున్నారని,ఈ విధమైన సంస్కృతి పరంపర వేల సంవత్సరాల క్రిందటనే ప్రారంభమైందని నలంద తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలు ప్రపంచానికి జ్ఞాన భిక్ష ను, అందించినవని దురదృష్టవశాత్తు 800 సంవత్సరాలు మొగులుల, విదేశీ పరిపాలనలో భారతీయ సంస్కృతిని జీవన విధానాన్ని విధ్వంసం చేశాయని అన్నారు. డాక్టర్ క్యాస జయశ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ... నదిహారతుల కార్యక్రమం ఇంత బాగా నిర్వహిస్తారని అనుకోలేదని,13 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా కొనసాగడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ లక్ష్మీవాని, డాక్టర్ దేవతా రమ్య చిరంజీవి మాట్లాడుతూ... కార్తీక మాసోత్సవంలో మహిళలు దీపారాధన చేయడం శుభప్రదమని చిన్నప్పటి నుంచి మన తల్లులు మనకు నేర్పి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ఈసంపల్లి వెంకన్న, కృష్ణమూర్తి ఉత్సవ సమితి నాయకులు నలుమాసు సత్తయ్య, తాటిపల్లి వెంకన్న, గుండ మంజుల, అశోక్ రావు, కోడూరి రమేష్, అంశాల వీరేశం,ఆవునూరు శ్రీనివాస్,భాగ్యలక్ష్మి, రంగ రజిత, యాద మమత,కృష్ణప్రియ, పద్మ, తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ఒజ్జల వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో ముందుగా నదిమాతకు పూజ అనంతరం సారే చీర సమర్పించిన వేద పండితులు గోదావరి తల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, ధూప హారతి, ఏక హారతి ఇవ్వడం జరిగింది.

# వాల్యూ జోన్ హైపర్ మార్కెట్ ప్రారంభం నందమూరి బాలకృష్ణ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

